

4

**రబీ సీజన్లోగా ఎఫ్‌సీఐ వారికి బియ్యం సరఫరా చేయాలని మిల్లర్లను ఆదేశించిన అదనపు కలెక్టర్**



ప్రజాజ్యోతి
ఖమ్మం
శనివారం 24-2-2024 పేజీలు : 6

# కూలీల ఆటో బోల్తా

**ఆరుగురుకి తీవ్ర గాయాలు ఇద్దరికి స్వల్ప గాయాలు**

**మెరుగైన వైద్యం కోసం ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రికి తరలింపు**

**నిర్లక్ష్య డ్రైవింగే ప్రమాదానికి కారణం**



**కల్లూరు ఫిబ్రవరి 23 (ప్రజాజ్యోతి):** మండల పరిధిలోని పెద్దకోరుకొండి,పోచవరం గ్రామాల మధ్య శుక్రవారం ఉదయం 8 గంటల సమయంలో తల్లాడ మండలం కుర్నవల్లి నుండి ఎన్టీఆర్ జిల్లా గంపలగూడెం మండలం సత్యాలపాడు మొక్కజొన్న పీకల పనులకు వెళు తున్న కూలీల ఆటో మితిమీగిన వేగంతో డ్రైవింగ్ చేయడంతో అదుపుతప్పి బోల్తా పడింది.ఆటోలో డ్రైవర్ తో సహా 10 మంది కూలీలు ఉన్నారు.6 గురికి తీవ్ర గాయాలు కాగా ఇద్దరికీ స్వల్ప గాయాలయ్యాయి.స్థానికుల సమాచారం మేరకు కల్లూరు ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు.అనంతరం మెరుగైన వైద్యం కోసం ఖమ్మం ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు.సంగుర్తి కిట్టమ్మ తలకు గాయమై పరిస్థితి విషమంగా ఉంది.సంగుర్తి వెంకయ్య,బండి పద్మ కు తలకు గాయాలయ్యాయి. మల్లారపు భద్రమ్మ కాలు విరిగింది.మల్లారపు ఈశ్వరమ్మ,సూరం ఈశ్వరమ్మ కు స్వల్ప గాయాలయ్యాయి. ఆటో డ్రైవర్ నిర్లక్ష్యంగా డ్రైవింగ్ చేయడంతో ప్రమాదం జరిగినట్లు తెలిపారు.పొట్ట కూటికోసం కూలి పనులకెళ్ళే కూలీల జీవితాలతో ఆకతాయిగా వ్యవహరించి బాధ్యత రహితంగా డ్రైవింగ్ చేయడంతో కూలీల కుటుంబాలు అర్ధాంతరంగా అధోగతి పాలు అయ్యాయని స్థానికులు గ్రామస్తులు అంటున్నారు.ఎంతోమంది జీవితాలను బలి తీసుకుంటున్న మితిమీరిన వేగం,ఆటోలో పరిమితికి మించి కూలీలను ఎక్కించుకోకుండా నియంత్రించాల్సిన అవసరం ఉందని అంటున్నారు.ప్రమాద విషయం తెలుసుకున్న స్థానిక యస్ ఐ యస్ కే షాకీర్ సంఘటన స్థలాన్ని పరిశీలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.



## సమ్మక్క- సారలమ్మ తల్లులను దర్శించుకున్న ఎంపీ రవిచంద్ర



**ఖమ్మం ప్రతినిధి ఫిబ్రవరి 23 ప్రజాజ్యోతి**
రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర సమ్మక్క-సారలమ్మ మహాజాతరకు విచ్చేసి అమ్మవార్లను దర్శించుకున్నారు.అమ్మవార్లు గద్దెలపై కొలువైన శుక్రవారం ఎంపీ రవిచంద్ర తన కుటుంబ సభ్యులు, బంధువులు, సన్నిహితులు, అనుచరులు శ్రేయోభిలాషులు, అభిమానులతో కలిసి దర్శనం చేసుకున్నారు.ఎంపీ వద్దిరాజు సమ్మక్క-సారలమ్మ ఆలయం సర్వతోముఖాభివృద్ధిలో భాగస్వామ్యులై శాశ్వత దాతగా, ప్రభుత్వం ప్రకటించిన కమిటీ సభ్యులుగా అమ్మవార్ల సేవకు అంకితభావంతో ముందుకు సాగుతుండడం తెలిసిందే.ఎంపీ వద్దిరాజు విచ్చేసిన సందర్భంగా దేవాదాయ,ధర్మాదాయ శాఖ అధికారులు,ఆలయ కమిటీ ఛైర్మన్, సభ్యులు ఆయన, వారి కుటుంబ కుటుంబ సభ్యులకు కండువాలు కప్పి ఘన స్వాగతం పలికారు.ఎంపీ రవిచంద్ర,వారి కుటుంబ సభ్యులు సమ్మక్క-సారలమ్మ తల్లులకు నిలువెత్తు బంగారాన్ని (బెల్లం)సమర్పించి తమ మొక్కులు చెల్లించుకున్నారు.

మిగతా 2లో...

**ఇంటర్ పరీక్షల సౌకర్యాల కల్పనలో అధికారులు**

## ముందస్తు చర్యలు చేపట్టాలి

**ఖమ్మం ప్రతినిధి ఫిబ్రవరి 23, ప్రజాజ్యోతి**
ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలు ప్రశాంత వాతావరణంలో పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా ఇంటర్మీడియట్ విద్యా శాఖ అధికారి రవిబాబు చీఫ్ సూపెరింటెండెంట్లు, డిపార్ట్మెంటల్ అధికారులకు సూచించారు. ఈ నెల 28 నుండి మార్చి 19 వరకు ఉదయం 9 గంటల నుండి మధ్యాన్నం 12 గంటల వరకు కొనసాగనున్న ఇంటర్మీడియట్ ప్రధమ, ద్వితీయ పరీక్షల నిర్వహణపై శుక్రవారం నూతన కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో...

మిగతా 4లో...



# అమరజీవి కామ్రేడ్ రామచంద్రరావుకు ఘన నివాళి



**ఖమ్మం టౌన్ ఫిబ్రవరి 23 ప్రజా జ్యోతి**
ఆరు దశాబ్దాలుగా కమ్యూనిస్టుగా జీవించిన కామ్రేడ్ మాటూరు రామచంద్రరావు భౌతిక కాయంపై భారత కమ్యూనిస్టు పార్టీ ఖమ్మం జిల్లా కార్యదర్శి కామ్రేడ్ పోటు ప్రసాద్ మరియు సహచర మిత్రులు ఎర్ర జెండా కప్పి ఘనంగా నివాళు లర్పించారు. వారితో అవినాభావ సంబంధమున్న మిత్రులు సహచరులు అనేకమంది వచ్చి కడసారిగా నివాళులు అర్పించారు. వారితో ఉన్న సంబందాలను అనుభవాలను జ్ఞప్తికి తెచ్చుకొన్నారు.ఖమ్మం నగర మేయర్ పునుకల్లు నీరజ వర్తకసంఘం అధ్యక్షులు మెంతుల శ్రీసైలం సిపియం రాష్ట్ర నాయకులు కామ్రేడ్ పి సోమయ్య సీనియర్ నాయకులు కామ్రేడ్స్ వనం నర్సింగరావు రాయల వెంకటేశ్వర్లు సిపిఐయంయల్ ప్రజాపంథా రాష్ట్ర కార్యదర్శి పోటు రంగారావు .తదితరులు చివరిసారిగా నివాళులు అర్పించారు.వారిని కామ్రేడ్ %వీ=% అని పిలుచుకునే వాళ్లంమొత్తంగా నిరాడంబరతకు నిజాయితీకి నిలువెత్తు రూపం త్యాగజీవి కామ్రేడ్ మాటూరు .వారు సిపియం సిఐటియు సీనియర్ నాయకులు వారిది మధిర మండలం మాటూరు గ్రామం వారి తండ్రి నాగభూషణరావు తెలంగాణా పోరాటంలో పాల్గొన్నారు .విశాలాంధ్ర పత్రికలో పనిచేసారు .సిపియం ఖమ్మం జిల్లా పార్టీ కార్యాలయం కార్యదర్శిగా బాధ్యత నిర్వహించారు. కామ్రేడ్ రామచంద్రరావు తెలంగాణా పోరాటయోధులు మంచికంటి రామకిషన్ రావుకి మేనల్లుడు . పూర్తిగా కమ్యూనిస్టు ఉద్యమనేపధ్యం గల కుటుంబం నుండి వచ్చారు. ఆనాటి జిల్లా రాష్ట్ర నాయకత్వంతో మంచి సంబంధాలు కలిగి ఉన్నారు.ఖమ్మం జిల్లాలో %ాఖీ× ,ణఖీ, ణఖీ×% వ్యవస్థాపక నాయకులుగా పనిచేసారు .%జ×ఖ% నాయకులుగా సుదీర్ఘ కాలం పనిచేసారు .కార్మికులతో మంచి అవినాభావ సంబంధాలతో పనిచేసారు .1975 ఎమర్జెన్సీ కాలంలో ఆ తర్వాత అనేక నిర్బంధాలనెదుర్కొన్నాడు.అనేక పర్యాయాలు పొలిస్ లాఠీ దెబ్బలు తిన్నారు జైలుకెళ్లారు.ఒక సందర్భంగా లాకప్ లో పోలిస్ యస్ ఐ ఒళ్ళు చిట్లి రక్తం కారేలా కొట్టినారట. ఐనా చలనం లేకుండా ఉంటే ఆ యస్ ఐ ఇంతకొట్టినా మొత్తుకోటం లేదేంటి అని ప్రశ్నించితే మొత్తుకుంటే నొప్పి తగ్గతుందా అని ఎదురు ప్రశ్నించారు అది ఆయన దృడచిత్తంకు నిదర్శనం .వారు బికాం గ్రాడ్యుయేట్ ఉద్యోగం కోరుకోలేదు. 1973 లోనే సిపియం పూర్తికాలం కార్యకర్తగా వృత్తి విప్లవ కారునిగా బాధ్యత తీసుకున్నారు .తాను సాహిత్యం చదువుతూ సహరులను ప్రోత్సహించారు .వారి ఇల్లు అద్యయన కేంద్రంగా ఉండేది.వారితో నాకు ఐదు దశాబ్దాల అనుబంధం 1974 లో నేను యువజన సంఘంలో చేరిన నాటి నుండి ఉద్యమ సంబంధాలున్నాయి.మంచి కుటుంబ మిత్రులుగా ఉన్నాము.కామ్రేడ్ రామచంద్రరావు విద్యార్ధి యువజన కార్మిక సంఘాలలో తొలి నుండి జిల్లా నాయకునిగానే ఉన్నారు .ఆయారంగాలలో తన క్రింది వారితో తన తోటివారితో తనపైవారితో అందరితో అరమరికలు లేకుండా పనిచేసారు .కిందినుండి ఎదిగేవారికి చేయందించారు. పైకెదిగేవారికి ప్రోత్సహించారు .వారిది అంత మంచి మనసు. ఖమ్మం జిల్లా నుండి రాష్ట్ర బాధ్యతలలోకి వెళ్ళిన చాలామందికి వారు గురుతుల్యులు .పి సోమయ్య నాతో మాట్లాడుతూ రామచంద్రరావుగారు సైద్ధాంతిక అవగాహన ఉన్న మంచి నాయకుడు అన్నారు .కమ్యూనిస్టు పార్టీ చరిత్ర ఇతర సందర్భాల్లో తనకు సందేహం కలిగినపుడు ఫోన్ చేసి విషయాలు తెలుసుకునే వాడినని అన్నారు.కారణాలేమయినా వారు 2010 నుండి ఉద్యమ బాధ్యతల్లో లేరు. కుటుంబ బాధ్యతలు చూసుకుంటూ ప్రజాస్వామిక ఉద్యమాలు కార్యక్రమాలలో కలసి వచ్చేవారు.మార్క్సిజం కమ్యూనిస్టు సిద్ధాంతం పట్ల అచంచల విశ్వాసం కలిగి ఉన్నారు .సోషల్ మీడియాలో చురుగ్గా ఉంటూ కమ్యూనిస్టు ఉద్యమంపై దాడులను ఖండించేవారు.వారి మరణం కమ్యూనిస్టు ఉద్యమానికి తీరని లోటు.కామ్రేడ్ రామచంద్రరావుకి విప్లవ జోహార్లు అని పలుమార్లు నినదించారు

# ఘనంగా సిరి చైతన్య కాళాశాల వార్షికోత్సవ వేడుకలు



**ఖమ్మం కల్చరల్ ఫిబ్రవరి 23 ప్రజాజ్యోతి :**
ఖమ్మం పట్టణంలో త్రీ టౌన్ గుట్టల బజార్ గల సిరి చైతన్య కాళాశాల వార్షికోత్సవం కళాశాల ప్రిన్సిపాల్ సోమయ్య అధ్యక్షతన నర్తకి థియేటర్ పక్కన ఉన్న ఐరన్ మర్చంట్ అసోసియేషన్ ఫంక్షన్ హాల్ నందు ఘనంగా జరిగింది . ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ట్రాఫిక్ ఏసిపి శ్రీనివాస్ లు పాల్గొని విద్యార్థులు ఇంటర్ దశలోనే కష్టపడి చదివితే జీవితంలో ఉన్నత శిఖరాలు అందుకుంటారని అన్నారు . మరో అతిధి జిల్లా పరిశ్రమల కేంద్ర మేనేజర్ అజయ్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థులు ఇష్టపడి చదివి మంచి ర్యాంకులు సాధించాలని కళాశాలకు మంచి పేరు ప్రఖ్యాతలు తేవాలని సూచించారు.



ప్రైవేట్ స్కూల్ మేనేజ్మెంట్ జిల్లా అధ్యక్షులు కాంతారావు , క్రెడయలు చైర్మన్ కొప్పు నరేష్ , కోఆర్డినేటర్ శశిధర్ రెడ్డి , ఐఐటి మధు , అడ్వకేట్ వేణుగోపాల్ తదితరులు మాట్లాడుతూ చదువుతోపాటు సంస్కృతి , క్రీడారంగం కలిగి ఉండాలని క్రమశిక్షణతో మంచి మార్గంలో నడవడం అలవర్చుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల సూపర్డెంట్ రామారావు , అధ్యాపకులు రవీందర్, శ్రీనివాస్, నరేష్, శ్రీలత తదితరులు పాల్గొన్నారు.

# సమ్మక్క- సారలమ్మ తల్లులను...(మొదటిపేజీ తరువాయి)



దర్శించుకున్నారు.ఈ సందర్భంగా ఎంపీ వద్దిరాజు వెంట సన్నిహితులు పూల రవీందర్,సర్ధార్ పుట్టం పురుషోత్తం రావు,రౌతు కనకయ్య,ఆకుల రజిత్,ఆకుతోట ఆదినారాయణ,మరికల్ పోత సుధీర్ కుమార్, నాడెం శాంతికుమార్,శీలంశెట్టి వీరభద్రం, చామకూరి వెంకటనారాయణ, జెన్నాయికోడే జగన్మోహన్, సమీప బంధువులు ఉన్నారు.కాగా,వేం యాకూబ్ రెడ్డి విందు, వద్దిరాజు శ్రీనివాస్ అమ్మవార్ల దర్శన ఏర్పాట్లను దగ్గర ఉండి పర్యవేక్షించారు.

**ఎంపీ వద్దిరాజు-విజయలక్ష్మీ దంపతులు నూతన వస్త్రాలు బహుకరించిన మంత్రి సీతక్క**

అలాగే, బంగారం ముద్దలను నెత్తిమీద పెట్టుకుని గద్దెల చుట్టు ప్రదక్షణ చేశారు.దేశ ప్రజలంతా సుఖసంతోషాలతో జీవించాలని ఎంపీ రవిచంద్ర, వారి కుటుంబ సభ్యులు అమ్మవార్లను వేడుకున్నారు.ఎంపీ రవిచంద్ర-విజయలక్ష్మీ, వద్దిరాజు కిషన్-శశిరేఖ, వద్దిరాజు దేవేందర్ -ఇందిరమ్మ, వద్దిరాజు వెంకటేశ్వర్లు-ఉమా మహేశ్వరి, వద్దిరాజు మోహన్-వాసవి, వద్దిరాజు పెద్ద వెంకటేశ్వర్లు,వద్దిరాజు శ్రీనివాస్ -శిల్ప, వద్దిరాజు సాయి నిఖిల్ చంద్ర-అనీల, వద్దిరాజు నాగరాజు -అర్చిత, వద్దిరాజు ప్రీతమ్, వద్దిరాజు గిరినందన్, డాక్టర్ జేవన్ వెంకట్-సునీత, బొరిగం విజయ్-మాధవి,సుశ్రు త్,సాన్విత్,సహశ్రిక,సమర్థ్ లు అమ్మవార్లను

రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర-విజయలక్ష్మీ పుణ్య దంపతులకు మంత్రి సీతక్క నూతన వస్త్రాలు బహుకరించారు.సమ్మక్క-సారలమ్మ ఆలయ సర్వతోముఖాభివృద్ధికి తోడ్పాటు అందిస్తూ శాశ్వత దాతగా, ప్రభుత్వం నియమించిన ఆలయ కమిటీ సభ్యులుగా ఉన్న ఎంపీ రవిచంద్ర-విజయలక్ష్మీ దంపతులు మహాజాతరకు శుక్రవారం విచ్చేసిన సందర్భంగా మంత్రి సీతక్క వారికి ఆత్మీయ స్వాగతం పలికి నూతన వస్త్రాలు బహుకరించారు.ఎంపీ రవిచంద్ర ఆలయ సమీపాన ఉన్న వాచ్ టవర్ పైనుంచి జాతరకు విచ్చేసిన భక్తకోటిని పరిశీలించారు.

# సీతారాంపురంలో చోరీ

కారేపల్లి, ఫిబ్రవరి23, ప్రజాజ్యోతి



తాళం వేసి ఉన్న తలుపులను పగలగొట్టి ఇంట్లో ఉన్న మూడు తులాల బంగారాన్ని అపహరించిన సంఘటన శుక్రవారం మండలంలో చోటుచేసుకుంది. దీనికి సంబంధించి పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి, మండల పరిధిలోని సీతారాంపురం గ్రామానికి చెందిన వీరవెల్లి శ్యాంసుందర్ ఈనెల 21వ తేదీన కుటుంబ సమేతంగా మేడారం జాతరకి తరలి వెళ్ళాడు. తిరిగి శుక్రవారం ఉదయం జాతర నుంచి వచ్చి చూడగా బయట తలుపు పగలగొట్టి ఉంది..పరిశీలించగా ఇంట్లో ఉన్న బీరువాను దొంగలు పగలగొట్టి మూడు తులాల బంగారాన్ని అపహరించినట్లు గమనించారు. వెంటనే కారేపల్లి పోలీసులకు సమాచారం ఇవ్వగా ఎస్సై నార్లపురం రాజారాం సంఘటన స్థలానికి చేరుకొని పరిశీలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# పందెం రాయుళ్లు అరెస్ట్

కల్లూరు ఫిబ్రవరి 23(ప్రజా జ్యోతి):మండల పరిధిలోని పెద్ద కోరుకొండి గ్రామ శివారులో కోడి పందాలు ఆడుతున్న పెద్ద కోరుకొండి,కుర్నవల్లి గ్రామాలకు చెందిన పానుగంటి వీరభద్రం,నల్లమోతు కృష్ణ,ఎస్.కె ఖాదర్,బెజవాడ నాగయ్య,గూడూరు శ్రీనివాసరెడ్డి కోడిపందాలు ఆడుతుండగా సమాచారం మేరకు వారిని పట్టుకొని,వారి వద్ద నుండి 1470 రూపాయలు నగదు,మూడు కోళ్లు,రెండు కత్తులు,ఒక మోటార్ సైకిల్ స్వాధీన పరుచుకుని వారిపై ఎఫ్ఐఆర్ నమోదు చేసినట్లు ఎస్సై షాకీర్ తెలిపారు.

## మండల పరిషత్ టాస్క్ ఫోర్స్ సమావేశం

**చింతకాని,ఫిబ్రవరి 23 ప్రజా జ్యోతి:** చింతకాని మండల పరిషత్ నందు మండల పరిషత్ అధ్యక్షులు కోపూరి పూర్ణయ్య గారి అధ్యక్షతన టాస్క్ ఫోర్స్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో తెలంగాణ ఉపముఖ్యమంత్రి ఆర్థిక విద్యుత్ శాఖ మంత్రివర్యులు మల్లు భట్టి విక్రమార్క గారి కృషితో గ్రామీణ రహదారుల నిర్మాణానికి 3 కోట్ల రూపాయలను మంజూరు చేసిన మల్లు భట్టి విక్రమార్క ప్రత్యేక ధన్యవాదాలు తెలిపి, మండలాధికారులకు టాస్క్ ఫోర్స్ ఇష్యూస్ కలగకుండా అక్రమంగా ఇసుక తరలించకుండా ప్రతి ఒక్కరు సోమవారం అనగా 25తారీకు నుండి కూపన్స్ ఇవ్వడం జరుగుతుంది. కావున ప్రతి ఒక్కరు కూపన్స్ తీసుకొని ఇసుక రవాణా చేయవలసిందిగా.. అధికారులకు సహకరించవలసిందిగా.. తగు సూచనలు చేశారు. అక్రమంగా తరలించే వారిపై చర్యలు తీసుకోవాల్సిందిగా తెలిపారు. సమావేశంలో... తహసిల్దార్ ఏ రమేష్, ఎంపీ వో మల్లెల రవీందర్ ప్రసాద్, ఎండిఓ రామయ్య,ఎస్ ఐ నాగుల్ మీరా, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలల భవనాల నిర్మాణం కొరకు అధికారుల సర్వే

**చింతకాని,ఫిబ్రవరి 26 ప్రజా జ్యోతి**



ఇంటర్నేషనల్ పాఠశాల స్థల సర్వే ప్రజా జ్యోతి చింతకాని లచ్చగూడెం ఇండస్ స్టేడియం సమీపంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన ఇంటర్నేషనల్ ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలల భవనాల నిర్మాణం కొరకు అధికారులకు శుక్రవారం సర్వే నిర్వహించారు ఎడ్యుకేషన్ వెల్ఫర్ ఈ ఈ నాగ శేషు లచ్చగూడెం లోని స్థలాన్ని పరిశీలించి స్టేడియం పరిసరాలను మొత్తం సర్వే చేయాలని అధికారులను ఆదేశించారు ఎంపీపీ కొవ్వూరి పూర్ణయ్య తాసిల్దార్ ఏ రమేష్ ఎం పి డి ఓ రామయ్య డి వైకుంఠ చారి మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అంబటి వెంకటేశ్వర్లు మాజీ ఎంపీటీసీ కుప్పలు గోవిందరావు ఏ ఈ గంగా ప్రసాద్ గిరిధ వార్ ఉష సర్వేయర్ వెంకయ్య తదితరులు పాల్గొన్నారు

## విజయ సంకల్ప యాత్రని విజయవంతం చేయండి



**కొణిజర్ల ఫిబ్రవరి 23 ప్రజాజ్యోతి**

మండల కేంద్రంలో మండల అధ్యక్షులు తుప్పత్తి మల్లికార్జున ఆధ్వర్యంలో కార్యవర్గ సమావేశంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైరా అసెంబ్లీ ప్రబారి రుక్మా రావు మాట్లాడుతూ ఈ నెల26వ తేదీన వైరా అసెంబ్లీ నియోజకవర్గంలో జరగబోయే భారతీయ జనతా పార్టీ విజయ సంకల్ప యాత్ర నీ కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని చేయవలసిందిగా కోరారు. అనంతరం ఈ యాత్రకు సంబంధించి పోస్టర్ని ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కన్వీనర్ నెల్లూరు కోటేశ్వరరావు, కిసాన్ మోర్చా అధ్యక్షులు రాంబాబు ,ప్రధాన కార్యదర్శి కొల్లి సుధాకర్, గుగులోత్ కుమార్ నాయక్ ,జనార్ధన్, వీరభద్రం, వెంకటేశ్వర్లు, నాగార్జున్, కోటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

# నాకు రక్షణ కల్పించండి

## నాకు ప్రాణహాని ఉంది :మేకల కృష్ణకుమారి



**ఖమ్మం టౌన్ ఫిబ్రవరి 23 ప్రజాజ్యోతి :** నగరంలో స్థానిక ప్రెస్ క్లబ్ లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో బాధితురాలు మేకల కృష్ణకుమారి W/O రామారావు ( లేటు ) మాట్లాడుతూ తనను హతమార్చి , తన ఇల్లు ను మరియు పొలం ను కాజేయాలని చూస్తున్నారని వారి నుండి తనకు ప్రాణహాని ఉందని రక్షణ కల్పించాలని విలేకరుల సమావేశంలో ఆమె వేడుకున్నారు . తను కూలీ పని చేసుకుంటూ జీవిస్తుందని ఉమ్మడి అస్తి లో తనకు అన్యాయము జరిగిందని వాపోయారు . మా మరిది గోపాలరావు నన్ను చంపాలని చూస్తున్నారని ఆరోపించారు . నా మీద అప్పుచూపించి నాకు అన్యాయము చేసారని అన్నారు . మాకు వచ్చిన ఆస్తిని ఉమ్మడిగా కలుపుకొని అందరమూ కలసి అమ్ముదామని సహకరించమని కోరారని ఒప్పించారు . ఉమ్మడిలో అప్పు చూపించి సమాన బాగలుగా వేశారు . నాకు రావాల్సిన ఆస్తిలో భాగం గురించి ఎన్నోసార్లు పంచాయితీ పెట్టాన నాకు న్యాయం జరగలేదని మి ద్వారా తగు న్యాయం జరుగుతుందని ఉద్దేశంతో ఈ విలేకరుల సమావేశం పెట్టడం జరిగిందని . 0-02 కుంటల స్థలమును కూడా బలవంతంగా తన కుమారుడి పేరు మీద ఎక్కించుకున్నాడు . ఈ విధంగా ను మాత్రం ఆస్తిని మాకు తెలియకుండా , మా సంతకాలు లేకుండా మోసం చేస్తూ కాజేస్తున్నాడు . ఈ క్రమంలో నేను గ్రామ పెద్దలకు వెళ్ళి నాకు జరుగుతున్న అన్యాయం గురించి చెప్పగా గ్రామ పెద్దలు గోపాలరావుని పిలిపించి విచారించి ఉమ్మడి స్థిరాస్తిని కలిపి మీ ముగ్గురు సమానంగా పంచుకొని ఎవరిది వారు స్వాధీనం చేసుకోండి అని చెప్పి మా ముగ్గురికి సమాన వాటాలు వేశారు . దాని ప్రకారం పారీఖత్తులు వ్రాసారు . అందరి ముందు సరే అని చెప్పి , పెద్దలు వెళ్ళిపోయినతరువాత వాటి మీద తన సంతకం పెట్టకుండా వెళ్ళిపోయాడు . అదుగో , ఇదిగో అంటూ సంతకం పెట్టకుండా కాలయాపన చేశాడు . మరలా కొద్ది రోజుల తరువాత అది ఎప్పటికైన నా అప్పు క్రింద నాకు ఇవ్వవలసిందే లేదంటు నిన్ను చంపి నేను తీసుకుంటాను , దానిని ఎవరు కొనరు , కొనలేరు అని నన్ను మానసిక వేధింపులకు గురిచేశాడు . నీవు ఒంటరిగానే ఇంట్లో ఉంటున్నావు . ఏ అర్ధరాత్రైనా వచ్చి నిన్ను చంపితే నీకు దిక్కెవరు అంటూ బెదిరిస్తున్నాడు . ఇలా జరుగుతున్న విషయాలన్ని గ్రామ పెద్దలైన వారి వద్దకు వెళ్ళి అయ్యా , నన్ను ఈ విధంగా బెదిరిస్తున్నాడు , పిల్లలు , మరి ఏ ఆధారం లేని దానినని మీరే న్యాయం చేయాలి , లేదంటే నాకు చావే గతి అని బోరున విలపించటంతో వారు గోపాలరావు మీకు గిఫ్ట్ ఇచ్చిన ఆస్తులు కాజేయాలని చూస్తున్నట్లు అర్ధమవుతుంది . కాబట్టి నీకు వ్రాసి ఇచ్చిన గిఫ్ట్ ఆధారాలతో ముందు నీవు గ్రామ పంచాయితీ రికార్డులలో నీ పేరు నమోదు చేయించుకోమని తెలిపారు . నాకున్న ఆధారాలతో కుటుంబ నేపధ్యం గురించి తెలియజేసిన పిదప గ్రామ పంచాయితీ అధికారులు నా పేరు నమోదు చేసుకొని , నాకు న్యాయం చేశారు . అటు తరువాత మా పుట్టింటి వారు , అన్నదమ్ములతో కలిసి ఇక్కడ ఉండటం వలన గోపాలరావుతో ఎప్పటికైన ప్రాణహాని ఉందని ఆలోచన చేసి దానిని పూర్తిగా నా కుటుంబ అవసరాల కోసం అమ్మదలచి వేరొకరికి నేను అమ్ముకున్నాను . ఇది తెలుసుకున్న నా మరిది గోపాలరావు మా ఇంటికి వచ్చి నన్ను బెదిరించి , నిన్ను చంపుతా , నిన్ను హతమారుస్తా నేను పోలీసు ఉద్యోగం చేసి రిటైర్ అయ్యాను , నాకు అందరు తెలుసు , మర్యాదగా నా పదమూడు లక్షల రూపాయలు నాకు కట్టాలి , లేదంటే నీ అంతు చూస్తాను అని కొంత మంది తన అనుచరులను తీసుకువచ్చి భయభ్రాంతులకు గురిచేస్తున్నాడు . కావున నా యందు దయ వుంచి ఈ విషయాన్ని పరిశీలించి వారి నుండి మాకు రక్షణ కల్పించాలని మరియు అక్రమంగా కాజేసిన యకరం వరిపొలంలో సర్వే నెం. 230/24 మా వాటా మాకు ఇప్పించి న్యాయం చేయగలరని కోరారు.

# విద్యార్థులు ఆత్మవిశ్వాసంతో పరీక్షలకు సంసిద్ధం కావాలి

### - డా. శివకృష్ణ న్యూరో సైకియాట్రిస్ట్ - డా. శశాంక దర్మటాలజీ అండ్ కాస్మటాలజీ



**తిరుమలాయపాలెం, ఫిబ్రవరి 23, ప్రజా జ్యోతి :** ఖమ్మం నగరంలోని పుట్టకోట లో గల బొమ్మ ఇనిస్టిట్యూట్ ఆఫ్ కాలేజ్ నందు నిర్వహిస్తున్న తిరుమలాయపాలెం సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల, కళాశాల నందు పేరెంట్స్ కమిటీ ఆధ్వర్యంలో శాన్వి హాస్పిటల్ న్యూరో సైకియాట్రిస్ట్ శివకృష్ణ, డా. శశాంక (డెర్మటాలజీ అండ్ కాస్మటాలజీ ) ముఖ్య అతిథులుగా పాల్గొని పబ్లిక్ పరీక్షలకు హాజరయ్యే పదవ తరగతి, ఇంటర్మీడియట్ విద్యార్థులకు అవగాహన కల్పించారు. డాక్టర్ శివకృష్ణ, శశాంక లు మాట్లాడుతూ... ప్రశాంతమైన వాతావరణంలో విద్యార్థులు పరీక్షలకు హాజరుకావాలని అలాగే మనోధైర్యం కలిగి, ఆత్మవిశ్వాసంతో ఉండాలని, మానసిక ఒత్తిడిని అధిగమించాలని, సరైన మోతాదులో ఆహారం తీసుకోవాలని, పాజిటివ్ థింకింగ్ అవసరమని తెలిపారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ బోస్, హెల్త్ డా. సమ్మయ్య విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ సరైన సమయం లో నిద్ర పోవాలని, సబ్జెక్ట్ లను రోజువారీగా రివిజన్ చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తిరుమలాయపాలెం గురుకుల పేరెంట్స్ కమిటీ చైర్మన్ సీనియర్ జర్నలిస్ట్ పప్పుల వేణుగోపాల్, శాన్వి హాస్పిటల్ మేనేజర్ చింతమళ్ల అంజయ్య, ఆధ్యాపక బృందం మురళి, వాసు, వేదాంతాచార్య విద్యార్థులు పాల్గొన్నారు.

# ఇంటర్ పరీక్షల సౌకర్యాల కల్పనలో అధికారులు ముందస్తు చర్యలు చేపట్టాలి



**ఖమ్మం ప్రతినిధి ఫిబ్రవరి 23, ప్రజాజ్యోతి** ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలు ప్రశాంత వాతావరణంలో పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా ఇంటర్మీడియట్ విద్యా శాఖ అధికారి రవిబాబు చీఫ్ సూపెరింటెండెంట్లు, డిపార్ట్మెంటల్ అధికారులకు సూచించారు. ఈ నెల 28 నుండి మార్చి 19 వరకు ఉదయం 9 గంటల నుండి మధ్యాన్నం 12 గంటల వరకు కొనసాగనున్న ఇంటర్మీడియట్ ప్రథమ, ద్వితీయ పరీక్షల నిర్వహణపై శుక్రవారం నూతన కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన సమావేశంలోఅధికారులకు దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విధులు కేటాయించిన అధికారులు వెంటనే ఆయా పరీక్షా కంద్రాలను సందర్శించి ఫర్నీచర్, విద్యుత్, మంచినీరు, వెలుతురు వంటి మౌలిక సదుపాయాలును పరిశీలించి ఏమైనా లోటుపాట్లు ఉంటె తెలిపితే తగు చర్యలు తీసుకుంటామన్నారు. విద్యార్థులు సకాలంలో పరీక్షా కేంద్రాలకు చేరుకునే విధంగా ఆర్టీసీ బస్సులు నడిపేలా చర్యలు తీసుకోవడంతో పాటు పరీక్షా కేంద్రాలవద్ద ప్రథమ చికిత్స ఏర్పాట్లు చేస్తున్నామన్నారు.జిల్లాలో ప్రథమ,ద్వితీయ సంవత్సరం విద్యార్థులు 36578 మంది పరీక్షలు వ్రాయనున్నారని, ఇందుకోసం 70 కేంద్రాలలో పరీక్షలు నిర్వహిస్తున్నామన్నారు. సి.సి.కేమేరా నిఘాలో పరీక్షలు కొనసాగుతాయని, ఎటువంటి మాల్ ప్రాక్టీస్, దుర్వినియోగా లకు అవకాశం ఇవ్వకుండా పరీక్షలు సజావుగా నిర్వహించాలన్నారు. అధికారులకు ఇచ్చిన బుక్ లెట్ లోని మార్గదర్శకాలను ఖచితంగా పాటిస్తూ విద్యార్థులకు నిర్ధారిత సమయంలో ప్రశ్నానా పత్రాలు, జవాబు పత్రాలు అందించాలని, వాటిపై విద్యార్థులు హాల్ టికెట్ సరిగ్గా వేసేలా ఇన్విజిలేటర్ సంతకం చేసేలా చూడాలన్నారు. విద్యార్థులు గంట ముందే పరీక్షా కేంద్రాలకు చేరుకునేలా చూడాలని, ఉదయం 9.00 గంటల తరువాత పరీక్షా కేంద్రానికి అనుమతించారాదని స్పష్టం చేశారు. స్మార్ట్ ఫోన్లు, మొబైల్స్, స్మార్ట్ వాచీలు తదితర ఎలక్ట్రానిక్ గాడ్జెస్ పరీక్షా కేంద్రాలలో అనుమతించబడవని అన్నారు. సిట్టింగ్, ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు క్షేత్రస్థాయిలో పర్యవేక్షిస్తాయ న్నారు. జవాబుపత్రాలను క్లోస్డ్ కంటైనెర్ లో తరలించేలా చూడాలని తపాలా శాఖకు సూచించారు. పరీక్షా కేంద్రాలకు సమీపంలో జిరాక్స్ కేంద్రాలను మూసివేయాలని, 144 సెక్షన్ అమలు చేయాలనీ రెవెన్యూ, పోలీస్ అధికారులను సూచించారు. ఈ సమావేశంలో హైపవర్ కమిటీ డాక్టర్ కి. శ్రీనివాసరావు, మెంబెర్స్ వెంకటేశ్వరరావు, సింహాచలం, వీరభద్రం చీఫ్ సూపెరింటెండెంట్లు, శాఖాపర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రబీ సీజన్లో గా ఎఫ్ సి ఐ వారికి బియ్యం సరఫరా చేయాలని మిల్లర్లను ఆదేశించిన అదనపు కలెక్టర్

**ఖమ్మం ప్రతినిధి ఫిబ్రవరి 23: ప్రజాజ్యోతి :** రబీ 2022-23 సీజన్ కు సంబంధించిన దాన్యం తాలూకు బియ్యం ఎఫ్సీఐ వారికి నిర్ణీత గడువులోగా అందజేయాలని అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్ పౌరసరఫరాల అధికారులను, రైస్ మిల్లర్స్ యజమానులను ఆదేశించారు. శుక్రవారం నూతన కలెక్టరేట్ సమావేశ మందిరంలో పౌరసరఫరాల అధికారులు రైస్ మిల్లర్స్ యాజమాన్యంతో పెండింగ్ ధాన్యం సరఫరాపై ఆయన సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రబీ 2022-23 సీజన్ నకు సంబదించిన దాన్యం తాలూకా బియ్యం జిల్లాలోని రైస్ మిల్లర్లు ఇప్పటివరకు కేవలం 21% బియ్యంను మాత్రమే సరఫరా చేసియున్నారు అని, మిగతా 79% బియ్యంను ఎఫ్ సి ఏ వారికి త్వరతగతిన సరఫరా చేసేందుకు సత్వర చర్యలు చేపట్టాల్సిందిగా, ప్రతి మిల్లరు తప్పని సరిగా ప్రతి రోజు వారికి కేటాయించిన దాన్యమును మర పట్టించి ఎఫ్ సి ఐ వారికి బియ్యం సరఫరా చేయవలసినదిగా ఆదేశించారు.సమావేశం



నందు జిల్లా పౌర సరఫరాల అధికారి చందన్ కుమార్, పౌర సరఫరాల ఉప తహసీల్దార్ సురేందర్, జిల్లా రైస్ మిల్లర్స్ సంగం అద్యక్ష, కార్యాదర్శులు రాజేశ్వరరావు, నగేష్, పౌర సరఫరాల చెకింగ్ ఇన్స్పెక్టర్లు, తదితరులు పాల్గొన్నారు

## ఉన్నత లక్ష్యంతో చదివితే ఉజ్వల భవిష్యత్

### తాసిల్దార్ అనిశెట్టి పున్నం చందర్

**బోనకల్,ఫిబ్రవరి 22,ప్రజాజ్యోతి:**

ఉన్నత లక్ష్యాన్ని ఎంచుకొని చదివినప్పుడే ఉజ్వల భవిష్యత్కు అడుగు పడుతుందని తాసిల్దార్ అనిశెట్టి పున్నాం చందర్ పేర్కొన్నారు. కస్తూరిబా బాలికల విద్యాలయాన్ని శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ ఈ సందర్భంగా తాసిల్దార్ విద్యార్థులతో మాట్లాడుతూ ఉన్నతంగా స్థిరపడాలంటే అందుకు లక్ష్యం ఎంపిక కూడా అదే తరహాలో ఉండాలని, విద్యార్థులకు సూచించారు. విద్యార్థులకు వారం అవగాహన సదస్సు నిర్వహించారు.పదవ తరగతి తర్వాత ఎలాంటి ఉన్నత విద్యనభ్యసించాలి? ఎక్కడ చదవాలి? ఎలా చదవాలి? అనే సంకోచంలో చాలా మంది విద్యార్థులు తమ ఉజ్వల భవిష్యత్ను చేతులారా వ్యర్థం చేసుకుంటున్నారని చెప్పారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు సిబ్బంది పాల్గొన్నారు.



# కాకరవాయి గ్రామంలో ఘనంగా మినీ మేడారం జాతర



తిరుమలాయపాలెం, ఫిబ్రవరి 23, ప్రజాజ్యోతి : మండలంలోని కాకరవాయి గ్రామం శివారులో అంగరంగ వైభవంగా రెండేళ్లకు ఒకసారి జరిగే మినీ మేడారం జాతర సమ్మక్క సారలమ్మ ఆలయ నిర్వాహకులు కొత్తపల్లి సరిత మల్సూర్ దంపతులు ఘనంగా ఏర్పాటు చేసి జాతర నిర్వహించారు సమ్మక్క సారలమ్మ గద్దెల పైకి చేరడంతో భక్తజనం ఆలయ ప్రాంగణంలో మొక్కులు చెల్లించుకోవడానికి భక్తుల రద్దీతో కిక్కిరిసిపోయింది అమ్మవార్లకు నిలువెత్తు బంగారం పసుపు కుంకుమ గాజులు, వస్త్రాల తో భక్తులు అమ్మ వారుల చెంతకు చేరి కోరిన కోరికలు తీర్చాలి తల్లి అంటూ ప్రత్యేక పూజలు నిర్వహించి కానుకలు ముట్ట చెప్పినారు సమ్మక్క సారలమ్మ ఆలయ నిర్వాహకులు కొత్తపల్లి సరిత మల్సూరు దంపతులు మాట్లాడుతూ కాకరవాయి గ్రామంలో వెలిసిన సమ్మక్క సారలమ్మ లకు గత 13 సంవత్సరాల నుండి ఈ జాతర నిర్మించడం ఎంతో పుణ్యం గా భావిస్తున్నామని వారన్నారు జాతరకు వచ్చిన భక్తులందరికీ మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

# ఆర్ఎంపిల క్లినిక్ లపై దాడులను ఖండించిన సంఘం నాయకులు

**ఆర్ఎంపిడబ్ల్యూఏ జిల్లా కార్యదర్శి బోయినపల్లి శ్రీనివాస్ రావు**

**బోనకల్, ఫిబ్రవరి 22, ప్రజాజ్యోతి:**



గతకొద్ది రోజులుగా రాష్ట్రంలో వివిధ జిల్లాల్లో ఉన్న ఆర్ఎంపి ,పియంపి ల క్లినిక్ లపై వైద్య శాఖ అధికారులు చేస్తున్న దాడులను వెంటనే ఆపాలని ఆర్ఎంపిడబ్ల్యూఏ జిల్లా కార్యదర్శి బోయినపల్లి శ్రీనివాస్ రావు జిల్లా కమిటీ సభ్యులు షేక్ నాగుల్ మీరా, మండల అద్యక్షుడు యంగల గౌతమ్ లు శుక్రవారం ఓ ప్రకటనలో అన్నారు.ఈసందర్భంగా వారు మాట్లాడుతూ కొన్ని దశాబ్దాలుగా గ్రామీణ ప్రాంతాల్లో పేదప్రజలకు ప్రాథమిక వైద్యాన్ని అందిస్తున్న గ్రామీణ వైద్యులపై వైద్య శాఖ అధికారులు చేస్తున్న దాడులపై పునరాలోనచేయాలని కోరారు. కొంతమంది గ్రామీణ వైద్యులు పరిమితికిమించి చేస్తున్న అనైతిక వైద్య పద్ధతులను మార్చుకోవాలని హితవు పలికారు. అడ్డగోలుగా వైద్యం చేస్తున్న ఆర్ఎంపి ల వ్యవహారశైలి వలన గ్రామీణ వైద్య వ్యవస్థకి కళకంగా మారే అవకాశం ఉందన్నారు.ఇకనైనా గ్రామీణ వైద్యులు బాధ్యతయుతమైన వైద్యం అందించాలన్నారు.

# గోవిందపురం ప్రభుత్వ పాఠశాలను ఆకస్మిక తనిఖీ చేసిన జెడ్పీ చైర్మన్

**బోనకల్, ఫిబ్రవరి 22,ప్రజాజ్యోతి:**



జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజు శుక్రవారం నాడు బోనకల్ మండలంలో గల లక్ష్మీపురం గోవిందపురం ప్రభుత్వ పాఠశాలను ఆకస్మిక తనిఖీ చేశారు. అనంతరం విద్యార్థులను ఉపాధ్యాయులను పాఠశాల వసతులను అడిగి తెలుసుకోగా వారు ఇంగ్లీష్ ఉపాధ్యాయుల కొరత ఉంది అని తెలియజేయగా వెంటనే డి ఈ ఓ కి ఫోన్ చేసి తక్షణమే భర్తీ చేయాలని కోరడం జరిగింది.అనంతరం మధ్యాహ్న భోజనం ఏ విధంగా ఉందో తెలుసుకొని పిల్లలకు పరిశుభ్రంగా భోజనం తయారు చేసి పెట్టాలని అన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ బిఆర్ఎస్ నాయకులు ఉపాధ్యాయులు తదితరులు హాజరైనారు.

## 26న తల్లాడలో విజయ సంకల్ప యాత్ర

**తల్లాడ, ఫిబ్రవరి 23 (ప్రజా జ్యోతి న్యూస్) :** ఈనెల 26వ తేదీన బిజెపి విజయ సంకల్ప యాత్ర తల్లాడకు చేరుకుంటుందని బీజేపీ రాష్ట్ర నాయకులు తాంర్ర వినోద రావు తెలిపారు. శుక్రవారం తల్లాడలో ఆ పార్టీ సమావేశం మండల అధ్యక్షులు ఆపతి వెంకట రామారావు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా కరపత్రాలను ఆవిష్కరించి యాత్రను విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్లమెంటరీ కన్వీనర్ నంబూరి రామలింగేశ్వర రావు, జిల్లా నాయకులు డాక్టర్ జి వెంకటేశ్వర్రావు, నియోజకవర్గ కన్వీనర్ వీరంరాజు, జిల్లా కార్యదర్శి మున్నా మిశ్రా, కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు చావా కిరణ్, మండల అధ్యక్షుడు ఆపతి వెంకట రామారావు, కృష్ణారావు పాల్గొన్నారు.



## వాహనాలు కండిషన్‌లో లేకపోతే చర్యలు తప్పవు

### తల్లాడ ఎస్సై కొండలరావు

**తల్లాడ, ఫిబ్రవరి 23 (ప్రజాజ్యోతి న్యూస్):**



తల్లాడ మండలంలో ఉన్న ఆటో, టాటాఏసీ వ్యాన్ డ్రైవర్లు తప్పనిసరిగా నియమాలను పాటించాలని తల్లాడ ఎస్సై బి కొండ లరా వు సూచించారు. శు క్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఆటో, వ్యాను ఏ వాహనమైన పూర్తిగా డాక్యూమెం ట్స్ తో కండిషన్ లో ఉండాలన్నారు. లైసెన్స్, ఇన్సూరెన్స్, తదితర పత్రాలన్నీ కలిగి ఉండాలన్నారు. ఆటోడ్రైవర్లు కూలీలతో భారీగా ప్రజలను తరలిస్తున్నారన్నారు. ఈ క్రమంలో ఈ నిబంధనలు కచ్చితంగా పాటించాలన్నారు. డ్రైవర్ పక్కన అటు ఇటు ఎవరు కూర్చోకూడదన్నారు. ఆటోల్లో , వ్యాన్ లలో సామర్థ్యానికి మించి కూలీ ప్రయాణికులను ఎక్కించరాదని, ఎక్కిస్తే కఠిన చర్యలు ఉంటాయన్నారు. ఆటోల్లో పెద్ద పెద్ద సౌండ్ పెట్టి వాహనాలు నడపొద్దన్నారు. ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు విధిగా పాటించాలని, లేనిపక్షంలో డ్రైవర్లపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు.

## నిరుద్యోగ యువతీ యువకులకు వృత్తి నైపుణ్యంపై శిక్షణ

**బోనకల్:, ఫిబ్రవరి 23, ప్రజాజ్యోతి:**





తెలంగాణ రాష్ట్ర ఉపాధి శిక్షణ సంస్థ ఆధ్వర్యంలో ప్రొడక్టివిటీ కౌన్సిల్ వారిచే శుక్రవారం మండల కేంద్రములో నిరుద్యోగులకు స్థానిక ఎస్ఆర్ ఫంక్షన్ హాల్ నందు ఎస్సీ,ఎస్టీ పురుషులకు హాల్ 1నందు,మహిళకు హాల్ 2లో నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా జిల్లా ఉపాధి కల్పన అధికారి శ్రీరామ్,ఏపిపీసి కో ఆర్డినేటర్ సత్యం శిక్షణ నిర్వహుకులు వీర బ్రహ్మాచారి పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఉపాధి కల్పన అధికారి కొండపల్లి శ్రీరామ్ మాట్లాడుతూ యువత ఉపాధి అవకాశాల్ని అందుకోవాలని ఇలాంటి నైపుణ్యశిక్షణ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్న యువతకు ధ్రువ పత్రంతో పాటు సంస్థ బ్యాగ్ లను అందజేశారు.ఈ కార్యక్రమంలో మండలములోని వివిధ గ్రామాల నిరుద్యోగ పురుషులు మహిళలు అధిక సంఖ్యలో

# జమాలపురం, రామన్నపాలెం గ్రామలలో సీసీ రోడ్లకు శంకుస్థాపన



**ఎర్రుపాలెం, ఫిబ్రవరి23, ప్రజాజ్యోతి:** ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క నిధుల నుండి ఎన్ఆర్ఈజీఎస్ నుండి జమలాపురం 5 లక్షలు, రామన్నపాలెం 5 లక్షల కు సీసీ రోడ్డుకు మండల కాంగ్రెస్ అధ్యక్షులు వేమిరెడ్డి సుధాకర్ రెడ్డి ఆధ్వర్యంలో మండల ఎంపీపీ దేవరకొండ శిరీష శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇన్చార్జులు కడియం శ్రీనివాసరావు, నందిగం సందీప్, గూడేటి బాబురావు, యన్నం పిచ్చిరెడ్డి, ఉపాధ్యక్షులు బండారు నరసింహారావు, శీలం శ్రీనివాస రెడ్డి జిల్లా నాయకులు అనుమోలు కృష్ణారావు, మైనార్టీ సెల్ అధ్యక్షులు షేక్ జానీ బాషా, మధిర నియోజకవర్గ యూత్ ప్రధాన కార్యదర్శి దేవరకొండ రాజీవ్ గాంధీ, ఎస్ టి సెల్ అధ్యక్షులు బాణావత్ శ్రీను, సగ్గుర్తి వెంకట నారాయణ జమలాపురం గ్రామ శాఖ అధ్యక్షులు తలపురెడ్డి వెంకట రామిరెడ్డి, వాసిరెడ్డి వెంకటేశ్వరరావు, నన్నపనేని రామారావు, గద్దల జమలయ్య, గద్దల రాబర్ట్, వెంకటరావు, కృష్ణ రెడ్డి, రామన్నపాలెం గ్రామ శాఖ అధ్యక్షులు నందిగం ప్రభాకర్ రావు, గ్రామ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఐలూరి నాగిరెడ్డి, మాజీ సర్పంచ్ పరిష వెంకటేశ్వర్లు, వెంకటేశ్వర్ రెడ్డి, శ్రీనివాసరెడ్డి, పెద్ద వెంకటరెడ్డి, శేషరెడ్డి కోటారెడ్డి, బొబ్బిళ్ళ పాటి బాబురావు, రమేష్, ప్రేమ్ కుమార్, నాగేశ్వరరావు, బలవంతపు ప్రశాంత్, బాబు, వినయ్, మండల నాయకులు, మహిళా కాంగ్రెస్ నాయకులు, యూత్ నాయకులు గ్రామస్తులు పాల్గొన్నారు.

# వరి పంటను పరిశీలించిన ఏవో ఉమామహేశ్వర్ రెడ్డి

**కారేపల్లి, ఫిబ్రవరి 23, ప్రజా జ్యోతి:** సింగరేణి మండల పరిధిలోని కోటిలింగాల కట్టు కింద సాగు చేస్తున్న వరి పంటను శుక్రవారం మండల వ్యవసాయ అధికారి కే. ఉమామహేశ్వర్ రెడ్డి రైతులతో కలిసి పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా వ్యవసాయ అధికారి మాట్లాడుతూ సుమారు మండలంలో 400 ఎకరాల్లో వరి పంట సాగు చేయగా ప్రస్తుత పరిస్థితుల్లో వరిలో కాండం తొలుచు పురుగు ఉధృతి గమనించడం జరిగింది. కాండం తలచు పురుగు ఆశించిన వరి దుబ్బులు, పిలకలు, సుడి ఆకు ఎండిపోయి లాగితే సులువుగా ఊడిపోతుంది. కాండము యొక్క భాగంలో పురుగు నష్టపరిచి ఉంటుంది. రైతులు ఈ పురుగు ఉధృతి గమనించిన వెంటనే కార్ టాప్ హైడ్రోక్లోరైడ్ అనే మందును ఎకరానికి 400 గ్రాములు చొప్పున 200 లీటర్ల నీళ్లలో కలుపుకొని 10 రోజులు వ్యవధిలోరెండుసార్లు పిచికారి చేసుకోవాలి. అదేవిధంగా వరి పంటలో జింకులోపలక్షణాలు గమనించడం జరిగింది. జింకులోపం లోపించినటువంటి మొక్కలు



ముదురు ఆకులు మీద ఇటుకరాయిరంగ మచ్చలు ఏర్పడతాయి, తుప్పురంగ మచ్చలు ఏర్పడతాయి. దీని నివారణకు ఎకరానికి 200 గ్రాముల జింక్ సల్ఫేట్ ని రెండు వందల లీటర్ల నీళ్లు కలుపుకొని పిచికారి చేసుకోవాలి. కావున రైతులు జాగ్రత్తలు పాటించి వరిలో అధిక దిగుబడులు పొందగలని ఆయన తెలిపారు.

## బుగ్గ వాగుపై బ్రిడ్జి నిర్మాణానికి ప్రతిపాదనలు

### ఎమ్మెల్యే ఆదేశాలతో కదిలిన సింగరేణి సంస్థ

**కారేపల్లి, ఫిబ్రవరి23, ప్రజాజ్యోతి :**



సింగరేణి మండల పరిధిలోని పోలంపల్లి పంచాయతీ పరిధిలోని కోటిలింగాల వద్ద బుగ్గ వాగుపై వంతెన నిర్మించేందుకు సింగరేణి సంస్థ అధికారులు ప్రతిపాదనలు చేపట్టారు. వైరా శాసనసభ్యులు మాలోత్ రాందాస్ నాయక్ ఆదేశాలతో సింగరేణి సంస్థ అధికారులు శుక్రవారం కోటిలింగాల బుగ్గ వాగు ప్రాంతాన్ని పరిశీలించారు. ఇల్లందు ఏరియా జనరల్ మేనేజర్ జాన్ ఆనంద్ మాట్లాడుతూ పోలంపల్లి మోకాళ్ళ గుంపు నుండి కోటిలింగాల పుణ్యక్షేత్రం వరకు రోడ్డు, బుగ్గ వాగు మీద బ్రిడ్జి నిర్మాణం పనుల గురించి ప్రతిపాదనలు చేపడతామన్నారు. ఈ కార్యక్రమంలో సింగరేణి సివిల్ ఎస్ ఈ రవికుమార్, అంజిరెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తలారి చంద్రప్రకాష్, మాజీ ఎంపీటీసీ గద్దం వెంకటేశ్వర్లు, ఎస్సీ సెల్ అధ్యక్షుడు మేదరి టోనీ, ఎస్టీ సెల్ నాయకులు భీముడు, మైనార్టీ సెల్ అధ్యక్షులు తాజుద్దీన్, పోలంపల్లి మాజీ సర్పంచ్ ధరావత్ బద్రునాయక్, కాంగ్రెస్ పార్టీ నాయకులు హర్ష, రాజేష్, మాజీ సర్పంచ్ అలెం వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## నీటి ఎద్దడి నివారణకువేసవిలో ప్రత్యేక చర్యలు చేపట్టాలి : జడ్పీ సీఈవో

**కారేపల్లి,ఫిబ్రవరి 23, ప్రజాజ్యోతి:**



సింగరేణి మండలంలో నీటి సమస్యలు తలెత్తకుండా వేసవికాలంలో ప్రత్యేక చర్యలు తీసుకోవాలని జడ్పీ సీఈవో ఎస్. వినోద్ ఎంపీడీవో జి.సురేందర్ ను ఆదేశించారు.శుక్రవారం ఎంపీడీవో కార్యాలయాన్ని ఆయన సందర్శించారు. మండలంలో గ్రామీణ ఉపాధి హామీ పనుల వివరాలు ఇతర పనులకు సంబంధించి వివరాలు అడిగి తెలుసుకున్నారు.అనంతరం విలేకరుల సమావేశంలో సీఈఓ మాట్లాడుతూ..బదిలీ అనంతరం ఖమ్మం జిల్లాకు వచ్చిన తర్వాత మండలాల సందర్శన నిర్వహిస్తున్నట్లు తెలిపారు.కారేపల్లి ప్రధాన వీధుల్లో డ్రైనేజ్ ఆక్రమణలకు సంబంధించి పలువురికి ఇచ్చిన నోటీసుల విషయంలో తక్షణమే చర్యలు తీసుకోవాలని ఎంపీడీవోని ఆదేశించారు.అదేవిధంగా రైల్వే కోటర్స్ సమీపంలో డ్రైన్ విషయమై రైల్వే అధికారులతో చర్చించాలని సూచించారు.బీసీ కాలనీ ప్రాంతంలో నీటి సమస్య అధికంగా ఉన్నందున తక్షణ చర్యలు చేపట్టాలని, సింగరేణి గ్రామపంచాయతీలో ఉన్నటువంటి సైడ్ కాలువలు, మంచినీటి సమస్యలు వివిధ అభివృద్ధి పనులను వెంటనే చేపట్టాలని ఆయన సూచించారు.